# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 25 జనవరి, 2025 | పేజీలు : 08


## దరఖాస్తుల వివరాలను జాగ్రత్తగా నమోదుచేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రజాపాలన గ్రామ, వార్డు సభల అభ్యంతరాల దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదుచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్, తహశిల్దార్ కార్యాలయాలలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామ, వార్డు సభలలో వచ్చిన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయన ఆన్‌లైన్ నమోదు విధనాన్ని నిశితంగా ప రిశీలించాలని, తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఆన్‌లైన్ లో నమోదుచేయాలన్నారు. జెడ్పీసిఇఒ మాధురీషా, ఎం పిడిఒ హరి కృష్ణ, ఎంపిఒ సంపత్‌కుమార్, తహసీల్దార్ హుస్సేన్, ఎంఇఒ రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై టమాటా, కోడిగుడ్లతో దాడి



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ కి సంబంధించిన గ్రామసభలో పలు అంశాలతో పాటు అధికారులు 1440 అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తామని తెలిపారు. దీంతో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించిందని, అధికారులు చెప్పే లెక్కలలో వాస్తవం లేదని, కేవలం కమలాపూర్ గ్రామానికి 20 ఇండ్లు మాత్రమే ఇస్తారని, భూమి లేని నిరుపేదలకు 12 వేల రూపాయలు ఎవరికి అందించారని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గ్రామసభను బైకాట్ చేస్తూ వెళ్ళిపోతున్నామని అక్కడి నుంచి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెళ్ళే ప్రయత్నంలో ఆగ్రహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కౌశిక్ రెడ్డి కావాలనే ఉద్దేశపూర్వకంగానే గొడవ చేయాలని గ్రామసభకు వచ్చి ప్రశాంతంగా జరుగుతున్న సభలో అసత్యపు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడడం, ఆ పార్టీ నాయకులను తనకు ఇష్టం వచ్చిన భాషలో మాట్లాడుతూ రెచ్చగొట్టాడని ఆగ్రహించిన కాంగ్రెస్ నాయకులు సభలో కౌశిక్ రెడ్డి పై టమాటాలతో, కోడిగుడ్లతో దాడికి పాల్పడ్డారు. అంతేకాకుండా కౌశిక్ రెడ్డి సభలో మాట్లాడుతూ... ఈ బ్రోకర్‌గాళ్ళు పొద్దున ఒక పార్టీ సాయంత్రం మరో పార్టీకి వెళుతూ నా మోచేతి నీళ్ళు తాగినోళ్ళు నన్నే ప్రశ్నిస్తారని, నాతో రోజు ఫోన్ మాట్లాడే వాళ్ళు కూడా నన్ను వ్యతిరేకిస్తారా అంటూ ఆవేశపూరితంగా మాట్లాడడంతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. పోలీసులు గొడవను శాంతింపజేసే ప్రయత్నం చేసినప్పటికి సుమారు అరగంట పాటు కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ క్రమంలో గ్రామసభ నుంచి వెళ్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాన్వాయ్ పై గుర్తు తెలియని వ్యక్తులు చెప్పులు విసిరారు. అప్పటికే కాన్వాయ్ సభా ప్రాంగణం నుంచి దాటిపోయింది. పోలీసులు అప్రమత్తమై ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రయత్నం చేసి సభను పూర్తి చేయించారు.



### అర్హులందరికి సంక్షేమ పథకాలు...

ఆ సందర్భంగా ఎంపిడిఒ గుండె బాబు మాట్లాడుతూ.... రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిరంతరంగా కొనసాగిస్తుందని జాబితాలో పేర్లు రానివాళ్ళు మళ్ళీ ధరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో కూడా అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులకు అందజేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కమలాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డిప్యూటి తహాశీల్దార్, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఎంపివో రవి, కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో రమణా రెడ్డి, ఏపివో రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గొడవలు తప్ప ప్రజల కోసం ఏం చేస్తున్నారు నాయకులు...

జరిగిన సంఘటలను ఉద్దేశించి గ్రామ ప్రజలు మాట్లాడుతూ.... పాలకులు, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలే తప్ప పార్టీల కోసం కోట్లాటలు పెట్టుకోవద్దని అన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో ప్రజలకు న్యాయం జరిగే విధంగా కనబడడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభలో గ్రామ ప్రజల కోసం అధికారులు సభ ఏర్పాటు చేస్తే అధికార, ప్రతిపక్ష నాయకులు మాటల యుద్ధానికి సరిపోయిందని ప్రజల కోసం పాటుపడే నాయకుడే లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే

# ప్రజాప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**ప్రజాపక్షం/గణపురం:** అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రంతో పాటు చెల్పూర్ గ్రామాలల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ మరియు వార్డు సభలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామాలలో జరిగిన గ్రామ సభ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజా పాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహాలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/వాజేడు:** గ్రామ సభలకు హాజరైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని నా గారం పంచాయతీ సిబ్బంది అయినా వాసం నీలాద్రి భార్య ఇటీవల ప్రమాదవశత్తు గాయపడి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ ములుగుతరువాయి 2లో



## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**ప్రజాపక్షం/వాజేడు:** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ఈనెల 31 లోగా క్లియర్ చేయాలని వెల్ఫేర్ రెసిడెన్షియల్, జూనియర్ కాలేజీని సందర్శించి ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం ఉపాధ్యాయ శాసనమండ సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ సిఆర్టి లకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని, పర్యవేక్షణ పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్, ఎండిఎం బిల్లులు విడుదల చేయాలని, అలాగే గిరిజన సంక్షేమ ఆశ్రమ జూనియర్ కాలేజ్ కాంట్రాక్ట్ లెక్చరర్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 317 బాధ్యత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే నన్ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచారని అందుకు అనుగుణంగా నేను ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించకుండా పనిచేసే ఉపాధ్యాయులు వృత్తి గౌరవాన్ని పెంచే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, ములుగు జిల్లా అధ్యక్షులు పోడియం సమ్మయ్య, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, సిఆర్‌టి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదేం రవీందర్, టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా కోశాధికారి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కే చెంచయ్య, పురుషోత్తం, ఉపాధ్యాయులు ఉన్నారు.



# నూతన ప్రెస్‌క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభానికి గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి సమస్యను ప్రజలకు చేరవేస్తూ పత్రిక రంగంలో అతివేగంగా దూసుకెళ్తున్న పత్రిక మిత్రులను అభినందిస్తూ మండలంలోని పత్రిక మిత్రులందరు కలిసికట్టుగా ఉండి ప్రతి సమస్య ఆసక్తి చూపుతూ ప్రజలకు చేరవేయాలాలని సూచించారు. అధ్యక్షుడు బొంగోని నరేష్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్, కుమార్, సతీష్, రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు టిఆర్ఎస్ మండల నాయకులు బిజెపి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకు లు, బిఎస్పి నాయకులు, ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద రాజు, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల వాసు బాబు, మాజీ జె డ్పిటిసి తల్లడి పుష్పలత, మాజీ ఎంపీపీ శ్యామల శార ద, సొసైటీ ఉపాధ్యక్షులు జగన్నాథరాజు, కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య, కాకర్లపూడి కళ్యాణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** లయన్స్‌క్లబ్ ఆఫ్ స్టేషన్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జోనల్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ హాజరుకాగా ఎస్‌టీ కో ఆర్డినేటర్ రేవూరి రమణరెడ్డి సహకారంతో రఘునాథపల్లి ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి కర్మికొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజు గౌడ్, పూర్వపు అధ్యక్షులు పండి శంకర్‌రెడ్డి, మంచోజు లక్ష్మి నారాయణ, పాఠశాల హెచ్‌ఎం ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారంటీలు అమలుచేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల పార్టి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అనంత రం మండలంలోని మనుపహాడ్ గ్రామానికి చెంది న సీనియర్ నాయకులు ముత్యాల రంగయ్య, సింగరాజుపల్లి గ్రామానికి చెందిన డీలర్ యాదగిరి తల్లి మృతిచెందగా వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, కార్యదర్శి చింత రవి, కొల్లూరు సోమయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుప్పట్లు పంపిణీ...

మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వృద్ధులకు చలికాలం వేల వృద్ధులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దుప్పట్లు పంపిణి చేశారు.

## రైతుల పంట పొలాలకు నీరందించే విధంగా కృషి



**ప్రజాపక్షం/చిట్యాల:** నీరు లేక ఎండుతున్న రైతుల పంట పొలాలకు స్థానిక ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు చలివాగు చెక్ డ్యామ్ లోకి నీటిని నింపే విధంగా కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి శుక్రవారం నవాబ్పేట శివారులో గల చలివాగు ను సందర్శించి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ ఫలాలతో పాటు మానేరు, చలివాగు, మోరంచవాగు ద్వారా ఎండాకాలం కూడా చెక్ డ్యామ్ లను నింపి రెండు పంటలు పండించేలా కృషి చేసిందనీ, రైతులు యాసంగి పంటలు వేసుకోగా చలివాగు చెక్ డ్యామ్ లో నీరులేక పంట పొలాలు ఎండిపోతుంటే పట్టించుకునే నాధుడే లేడా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మడికొండ రవీందర్ రావు, పెరుమాండ్ల రవీందర్, గౌడ్ పిట్ట సురేష్, ఆరెపల్లి సమ్మయ్య, సాధ రాజు, పప్పు శ్రీనివాస్, వలబోజు నరేష్, ఇసం పల్లి రాములు, పర్లపల్లి సాంబయ్య, పాల్గొన్నారు.

## ఆర్టిజన్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం నెరవేర్చాలి

### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి




**ప్రజాపక్షం/గణపురం:** ఆర్టిజన్ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం నెరవేర్చాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ ధర్మల్ ప్రాజెక్టులో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపిపి జేఏసీ చైర్మన్ కన్వీనర్లు అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బిజెపి ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు. అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ వీరి న్యాయమైన డిమాండ్ల నుఈ రాష్ట్ర ప్రభుత్వం జెన్ కో యజమాన్యం వెంటనే అమలు చేయాలని ఆర్టిజన్ల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు, నాయకులు పూర్ణచందర్, నరేందర్, రమేష్ సాయి, రాజశేఖర్ కృష్ణారెడ్డి, శివ,వేణు రాజు, రాకేష్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

## గర్భగుడిలో అక్రమ వీడియో చిత్రీకరణపై చర్యలు చేపట్టాలి

### ఉత్తర తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు కిరణ్ ఫిర్యాదు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గర్భాలయంలో నిబంధనలకు విరుద్ధంగా భక్తి పాట చిత్రీకరణ పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతుండగా ఈ ఘటనపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానంలో అక్రమ వీడియో చిత్రీకరణపై చర్యలు చేపట్టాలని ఉత్తర తెలంగాణ మాలమహానాడు అధ్యక్షులు పీక కిరణ్ శుక్రవారం వరంగల్ లోని దేవాదాయ, ధర్మాదాయ సహాయ కమిషనర్ కు ఫిర్యాదు చేసాడు. ఈ మేరకు ఆయన ఫిర్యాదు కూడిన వినతిపత్రం కమీషనర్ కు అందజేశాడు. కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం గర్భాలయంలో ఈ నెల 20న ఆలయ కట్టుబాట్లను మరిచి అక్రమంగా ఆలయ ఈఓ మరియ సిబ్బంది సహకారంతో భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా విడియో చిత్రీకరించడం పట్ల కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానానికే మాయని మచ్చలా మిగిలిందని, మహాదేవుని కించపరిచేలా వీడియ చిత్రీకరణ చేయడం పట్ల భక్తులను బాధల్లో ముంచిందని ఆయన పేర్కొన్నారు. గర్భాలయంలో పాట చిత్రీకరణకు సహకరించిన ఆలయ ఈఓ మరియ సిబ్బందితో పాటు వీడియో షూటింగ్ బృందంపై చర్యలు తీసుకోవాలని సహాయ కమిషనర్ ను పీక కిరణ్ కోరారు.

## ఘనంగా శోభన్ కుమార్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో శుక్రవారం పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పుల్ల వంశస్తులైన కుటుంబ సభ్యులు కలిసి సూపర్ డెంట్ ఆఫ్ పోలీస్ పుల్ల శోభన్ కుమార్‌కు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వారు ఎస్పీ పుల్ల శోభన్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుల్లవారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని తెలుపుతూ అలాగే ఉద్యోగులుగా మరెన్నో ఉన్నత పదవి బాధ్యతలు చేపట్టి ప్రజలకు ఉన్నత సేవలు చేయాలనారు. ఈకార్యక్రమంలో పుల్ల మల్లయ్య, పుల్ల ప్రభాకర్, పుల్ల రవితేజ, పుల్ల సమ్మయ్య, అశోక్, శైలేందర్, మదునయ్య, రాజయ్య, మల్లయ్య, పోషాలు, రమేష్ మున్నా, రమేష్ జన్నే యుగేందర్, శనిగంటి శ్రీనివాస్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజు గ్రామ సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరామ్మ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఈ పథకాలు మంజూరుకి అర్హులను గుర్తించి వారి పేర్లు గ్రామ సభలలో చదివి విని పించుట కోసం ఏర్పాటు చేస్తున్న గ్రామ సభలలో చివరి రోజు శనివారం జరగనున్న గ్రామ సభలలో స్థానిక శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి పాల్గొన నున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## చంద్రుగొండలో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యం : సూరయ్య

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు దౌర్జన్యం చేస్తున్నారంటూ మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సంఘన సూరయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ నేతలకు మండలంలోని అధికారులు సైతం వత్తాసు పలుకుతున్నారని తప్పుడు కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మండల వ్యాప్తంగా ఆందోళన చేసే ఆలోచనలో ఉన్నామని ఆయన హెచ్చరించారు.

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పాలకుర్తి మాజీ వార్డు సభ్యుడు ఎ సోంమల్లయ్య అన్నారు. రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీలకు రూ.10వేల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, పీఈటీ మామిండ్ల సోంమల్లు, ఉపాధ్యాయ బృందం రమేష్, బలరాం, నరసింహమూర్తి, వెంకటయ్య, మెహరున్నీసా బేగం, మాలతి, అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ బహుకరణ

**ప్రజాపక్షం/సంగెం:** సంగెం కళాశాల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పబ్లిక్ ఎగ్జామ్స్‌లో మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకరావాలని పసునూటి ఆనంద్, బొజ్జ సురేష్, ఉండిలా మల్లికార్జున్, పడాల శ్రీకాంత్ రూ. 6000 విలువచేసే ప్యాడ్స్ విద్యార్థులకు అందచేసినట్లు ప్రిన్సిపాల్ శ్రీకాక మాధవరావు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు పసునూటి ఆనంద్ 2024.25 అకాడమిక్ సంవత్సరానికి పబ్లిక్ పరీక్షల్లో కళాశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ. 2116, ద్వితీయ బహుమతి రూ. 1116 ప్రకటించి ఆ నగదును ప్రిన్సిపాల్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాక మాధవరావు, సీనియర్ అధ్యాపకురాలు విజయనిర్మల, గ్రంథపాలకులు రాజ్‌కుమార్, సుధీర్‌కుమార్, అధ్యాపకులు మామిండ్ల బుచ్చిరెడ్డి, నాగరాజు, అనిల్‌కుమార్, కుమారస్వామి, యాకసాయిలు, రాఖీ, మాధవి, పద్మ, రమాదేవి పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో యువజన సర్వీసుల డైరెక్టర్ ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ముందుగా ప్రధాన రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం, అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు స్వామి వారి శేషవస్త్రలతో సన్మానించి ఆశీర్వచనం అందించారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే గ్రామ సభలు

ఎన్నికల హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి

భూ కబ్జాలు అరికట్టకపోతే భూ పోరాటాలు తప్పవు

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**ప్రజాపక్షం/ నర్సంపేట:** స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే గ్రామ సభలలో అర్హుల జాబితా అని ప్రకటిస్తూ, లబ్ధిదారులను గుర్తించకుండా పథకాల అమలుకు పూనుకోకుండా ప్రచార ఆర్భాట చేస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం ఎంసీపీఐ(యు) యువజన ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ ఈర్ల రాజు అధ్యక్షతన స్థానిక నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఆరు గ్యారెంటీల అమలు అందని ద్రాక్ష గానే మిగిలిందన్నారు. ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలుకు పూనుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇండ్లు స్థలాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. మరోవైపు పేదలకు చెందాల్సిన వివిధ రకాల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతూ రియాల్టర్లు అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్న పట్టించుకునే నాధుడే లేడన్నారు. పైగా ప్రభుత్వ భూమి రక్షించాల్సిన అధికార పార్టీ నాయకత్వమే కాపాడాలని ప్రకటనలు గుప్పించడం చోద్యంగా ఉందన్నారు. గ్రామ సభలలో లబ్ధిదారుల జాబితాను గుర్తించి పథకాలను వర్తింప చేయాల్సింది పోయి కేవలం ప్రచార సభలుగా మార్చి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అధికార పార్టీ నిరసనల పేరుతో ఉనికి కాపాడుకునేందుకు టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ క్రమంలో అసలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచి ప్రజాపాలనగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు, లేకపోతే ప్రజా పోరాటాలు తప్పవని, భూ కబ్జాలకు వ్యతిరేకంగా భూ పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల యాకయ్య, మోటం సురేష్, బండారు మల్లేష్, బంగారి సందీప్, కసుబాల సతీష్, ఖాజా మియా, రాజు, శివ, వెంకన్న, ముత్తయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.






## ఎస్పి శోభన్ కుమార్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కమలాపూర్:** మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన ఎస్పి పుల్ల శోభన్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకోని కమలాపూర్ స్థానిక బస్టాండ్ కూడలి వద్ద ఆయన పుట్టినరోజు వేడుకలను పుల్లా ఫ్యామిలీస్ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుప్రతిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పుల్ల శోభన్ కుమార్ పోలీస్ డిపార్ట్మెంట్‌లో అంచలంచలుగా ఎదిగి ఎన్నో ప్రభుత్వ సేవా పథకాలను, అవార్డులను, రివార్డులను సొంతం చేసుకోని అధికారుల మెప్పు పొంది నేడు ఎస్పి స్థాయికి ఎదగడం పుల్ల ఫ్యామీలీస్‌కి ఎంతో గర్వకారణం అని పుల్ల ఫ్యామిలీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లా ఫ్యామిలీ మెంబర్స్ పుల్ల కొమురయ్య, పుల్ల శోభన్ బాబు, పుల్ల రామస్వామి, పుల్ల ఐలయ్య, పుల్ల పున్నం చందర్, పుల్ల రాజు, పుల్ల వినోద్ కుమార్, పుల్ల రమేష్, పుల్ల నవీన్, పుల్ల శాంతి కుమార్, పుల్ల శ్రీకాంత్, రాజకీయ నాయకులు, మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశ్వర్లు, గుంపుల అశోక్, మాట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నన్నపునేనికి బ్రహ్మోత్సవాల ఆహ్వానం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నగరంలోని బట్టల బజారులోని బాలా నగర శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 1 నుంచి 6 వరకు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. శుక్రవారం ఆలయ ఈవో రత్నాకర్‌రెడ్డి, దేవాలయ సిబ్బంది, అర్చకుడు శ్రీధర్ తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను కలిసి ఆహ్వానించారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతి కళాకారుల టీం లీడర్ నెల్లుట్ల సుమన్ అన్నారు. శుక్రవారంగురిజాల గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో టిఎస్ఎస్‌టీం నర్సంపేట కళాకారుల చేత ఆటపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, కళాకారులు తాళ్ల సునీల్,యోచన, పడిదం రాజేందర్, నెల్లుట్ల సుమన్, గాదెపాక బాబు, బరిగెల రవీందర్, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ బాలికా దినోత్స వేడుకలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని కస్తూర్బగాంధి పాఠశాలలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆద్వర్యంలో జాతీయ బాలికా దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా జిల్లా లెజిస్లేటివ్ పంచాయితీ అధికారి గంగాభవాని హాజరై మాట్లాడారు బాలికలు విద్యలోనే కాకుండా అన్నిరంగాలలో రాణిస్తూ తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పేరుప్రఖ్యాతలు తెచ్చి సమాజంలో ఆర్శంగా జీవించాలని కోరారు కార్యక్రమంలో డిఎల్‌పిఒ గంగా భవాని, ఎంఆర్ఒ కోమి,ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న, ఎంపిఒ విమల,ఎఇ రూపాదేవి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి విజేతలను అభినందించిన ఎంఇఒ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు గురువారం నిర్వహించిన మండలస్థాయి వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, స్కిట్ రంగాలలో విజేతలైన వారికి శుక్రవారం రోజున హనుమకొండలోని లష్కర్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాసం,క్విజ్,స్కిట్ రంగాలలోని విజేతలైన గురుకుల పాఠశాల వ్యాసరచన ప్రథమ బహుమతి విజేతలు ఎన్ రత్విక్,కె ప్రనవ్,కె గౌతమ్,స్కిట్ తృతీయ బహుమతి గురకుల పాఠశాల విజేతలు ఎన్ రుత్విక్,క్విజ్ విజేతలు సిహెచ్ తనిష్ లను మండలవిద్యాశాఖఅధికారి ఎం చంద్రమౌళి,పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం, కమలాపూర్:** ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ మండలంలోని భీంపల్లి గ్రామంలో వర్చువల్‌గా జాతీయ నాణ్యత ప్రమాణాల కోసం వైద్య బృందం పరిశీలించారు. గత సంవత్సరం నుంచి జాతీయ స్థాయిలో అవార్డు కోసం ఉప్పల్ ప్రాథమిక మందిరం కృషి చేయడం జరుగుతున్నది. వర్చువల్ గా జాతీయ నాణ్యత ప్రమాణాల కోసం సెంట్రల్ టీం డాక్టర్ అనూష పార్థసారధి, డాక్టర్ రాజీవ్ త్రిపాటి వర్చువల్ గా పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బిల్డింగ్ నిర్మాణం, హెర్బల్ గార్డెన్, బయో మెడికల్ వేస్టేజి, రోగులకు అందించే సేవలు, గర్భిణీ, ప్రసవ సేవలు, నవజాత శిశు, శిశు ఆరోగ్య సేవలు, బాల్య, కిశోర, శిశు ఆరోగ్య సేవలు, కుటుంబ నియంత్రణ గర్భనిరోధక, పునరుత్పత్తి ఆరోగ్య సేవలు, సంక్రమిత వ్యాధుల నిర్వహణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, సాధారణ సంక్రమిత వ్యాధుల రుగ్మతలకు ఔట్ పేషేంట్ సేవలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ నివారణ నియంత్రణ, నిర్వహణ, వయోవృద్ధుల సేవలు, మొదలైన వాటిని వర్చువల్ గా వారు చెక్ లిస్ట్ పెట్టుకోని ప్రతి విషయాన్ని మానిటరింగ్ చేసి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలకు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. మంచి నాణ్యమైన సేవలు అందించే విధానంలోని భాగంగా వీటిని బలోపేతం చేయడంలో భాగంగా ఈ నాణ్యత ప్రమాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్వాలిటి మేనేజర్ సాగర్, అఖిల్, డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ కవిత, డాక్టర్ రేణుక, హెల్త్ సూపర్‌వైజర్ కనకలక్ష్మి, స్టాఫ్ నర్స్ సరిత, ఫార్మసిస్ట్ సుచరిత, యుడిసి రామ్ నరేష్, ఎస్‌టిఎస్ శ్రీనివాస్, ఏఎన్‌ఏంలు ఇందిరా, ప్రియదర్శిని, రజిత, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, శివ కుమార్, ల్యాబ్ టెక్నిషియన్ కోటేశ్వర్, ఆరోగ్య మిత్ర రవీందర్, ఆశా కార్యకర్తలు గంగా, స్రవంతి, కృష్ణవేణి, సరిత, మంజుల పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లాంగ్ మార్చ్‌ను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఫిబ్రవరి 7న హైదరాబాదులో లాంగ్ మార్చ్ లక్షల డప్పులు, వేల గొంతుల మహా మాదిగ సంస్కృతిక ప్రజా ర్యాలీ విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీవరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ మాదిగ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ఎంఎల్ఎఫ్ సంఘీభావ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళుల ర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ దండోరా దళపతి మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం జరగాలని ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారన్నారు. దానిలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో లాంగ్ మార్చ్ లక్షల డబ్బులు, వేల గొంతుల మహా మాదిగ సాంస్కృతిక ప్రజా ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. మేధావులు, కవులు, కళాకారులు, హైదరాబాదుకు వస్తున్నారన్నారు. కనుక మాదిగ జాతి ప్రజలు స్వచ్ఛందంగా కదలాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ఎఫ్ డివిజన్ నాయకులు బొట్ల పవన్, ఉద్యమకారులు కొంగర రాజు మాదిగ, కందికట్ల వీరేశం మాదిగ, మిట్ట గడుపుల కృష్ణ మాదిగ, మహంకాళి ప్రభాకర్ మాదిగ, దూడల సాంబయ్య, రాజు, రవి, సూరి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటిలో రాజపల్లిను విలీనం చేయవద్దు

గ్రామసభలో ఎదుట

నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట మండలంలోని రాజపల్లి గ్రామం పూర్తిగా వ్యవసాయ ఆధారిత గ్రామమని, ఈ గ్రామాన్ని తీసుకెళ్లి నర్సంపేట మున్సిపాలిటిలో విలినం చేయవద్దని రాజపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రామసభ ఎదుట గ్రామస్తులు నామాల సత్యనారాయణ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నర్సంపేట ఇన్‌చార్జ్ నోడల్ అధికారికి అందించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీని మున్సిపాలిటిలో కలపడం వల్ల స్వయం ప్రతిపత్తి కొల్పోవడం జరుగుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు అవుతుంది, ఇంటి పన్నులు విపరీతంగా పెరిగిపోతాయి. ఇంటి పర్మిషన్, రిజిస్ట్రేషన్ ఫీజులు లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గ్రామ ప్రజలకు సంబంధించిన ఏ చిన్న సర్టిఫికెట్ అవసరమైన అధికారులు సకాలంలో అందుబాటులో లేక ఇబ్బంది పడాల్సి వస్తోంది. తక్షనమే రాజపల్లి గ్రామా విలీనాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కౌన్సిలర్ పెండెం లక్ష్మీ రామానంద్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని కౌన్సిలర్ పెండెం లక్ష్మీ రామానంద్ అన్నారు. శుక్రవారం 19వ వార్డులో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సభను కౌన్సిలర్ లక్ష్మీ రామానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు రూ.500లకే అందిస్తున్నామని, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, ఆర్‌పి చింతల మౌనిక, టీపీఎస్ సంధ్యారాణి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందే రంజిత్, కొలువుల పవన్, కొలువుల శివ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమనిధి సిఎం సహాయనిధి



**ప్రజాపక్ష/ సిద్దిపేట ప్రతినిధి :** నిరుపేదల సంక్షేమనిధి సిఎం సహాయనిధి అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పూజల గోపికృష్ణ అన్నారు. శుక్రవారం సిద్దిపేట కాం గ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 29వ వార్డుకు చెందిన పురుషోత్తం వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుండి 60 వేల రూపాయల చెక్కును యూత్ కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి పూజల గోపికృష్ణ అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కు, లేదా ఎల్ఓసి తక్షణమే అందించేలా జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ, సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ చొరవతో అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మంద పాండు, నాయకులు సదాశివరెడ్డి, రషద్, రాజిరెడ్డిజ కరుణకర్‌జ జనార్ధన్‌రెడ్డి, దేవయ్య, సాయి ప్రతాప్, మంద వనజ, సంతోషి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతగా ముగిసిన ప్రజాపాలన గ్రామ సభలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలో ఈ నేల 21 నుండి ప్రారంభమైన ప్రజాపాలన గ్రామ సభలు శుక్రవారంతో ప్రశాతంగా ముగిశాయి. జగదేవ్‌పూర్ గ్రామపంచాయతీ మినహా అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలు ప్రశాతంగా ముగిశాయి. 29 గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సజావుగా కొనసాగింది. కాగా ఈ నేల 26 లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న దృష్ట్యా అధికారులు అయా గ్రామాలలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు గ్రామాలలో రేషన్ కార్డులను అందజేసేందుకు జాబితాలను సిద్ధం చేసే పనిలో అయా శాఖల అధికారులు నిమగ్నమయ్యారు.

## పేదల కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది

**ప్రజాపక్షం హుస్నాబాద్ :** సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని కాంగ్రెస్‌మ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలో ని 17 వార్డులో ప్రజపాలన వార్డు సభలో అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో గత పది ఏళ్లుగా నూతన రేషన్‌కార్డులుగాని పింఛన్లుగాని ఇందిరమ్మ ఇళ్లు గాని ఇవ్వలేద. గత ప్రభుత్వం చేసిన పాపం నేడు అధికారంలోని వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం భరిస్తు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు అన్ని విధాలన ముందుకు పోతుందని పేర్కోన్నారు. ప్రజాపాలనలో గతంలో దరఖాస్తు చేసుకున్నవారు పేరు లేకపోతే మళ్లి దరఖాస్తు చేసుకోవాలని కొరారు. రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇళ్లు రైతు బరోస కొసమే మరోమారు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం నిరంతరం కొసాగుతుందని దీనిపై కొందరు చేస్తున్న అరోపనలను నమ్మవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ శివయ్య, మున్సిపల్ చైర్మెన్ అకుల రజితవెంకన్న, ఫ్లోర్‌లిడర్ చిత్తారి పద్మరవిందర్, వార్డు కౌన్సలరు రాజు, నాయకులు మైదం శెట్టి వీరన్న. పందిల్ల శంకర్, అధికారులు పాల్గోన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలోని రంగంపల్లి లో గల బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025 26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఐ. భాగ్యలక్ష్మి తెలిపారు. ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో 40 సీట్లకు గాను మైనార్టీలకు 30, బీసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2, ఓసీలకు 1 చొప్పున సీట్లు కేటాయించడం జరుగుతుందని, 202425 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి గాను, నాలుగో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కు గాను పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు అర్హులని తెలిపారు. మైనార్టీలకు మొదట దరఖాస్తుల వారిగా, నాన్ మైనార్టీలకు లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేస్తామని, 6,7, 8వ తరగతుల్లో పరిమిత సంఖ్యలో బ్యాక్ లాగ్ మైనార్టీ కేటగిరి సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతోపాటు హాస్టల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్టు, విద్యార్థినిలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, లేదా పాఠశాలకు వస్తే తామే దరఖాస్తు చేస్తామని, సంప్రదించాలని తెలిపారు.

## 15 వరకు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పోటీ పరీక్షల బేసిక్ ఫౌండేషన్ కోర్స్ దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడగింపుజరిగిందని , ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మన జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు బౌద్ధులు ,జైనులు పార్సికులు) నుండి గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో ఫిబ్రవరి 15,2025 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు జత పరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేవాలయంలో దొంగతనం కేసులో ఇద్దరు అరెస్టు

**ప్రజాపక్షం/కొహెడః** పెద్దమ్మ గుడి దేవాలయంలో దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగిందని కొహెడ ఎస్ఐ అభిలాష్ తెలిపారు.ఎస్ఐ అభిలాష్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం పరివేద గ్రామంలోని పెద్దమ్మ గుడిలో గుర్తు తెలియని దొంగలు తాళం పగలకొట్టి బంగారు పుస్తెలు, వెండి వస్తువులు డబ్బులు దొంగలించుకునిపోయారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన చేసి, కొహెడ మండలం, బస్వాపూర్ గ్రామానికి చెందిన బోదాసు యాదగిరి తండ్రి రాములు, మద్దూర్ మండలం, దూల్మిట్ట గ్రామానికి చెందిన ఆలెపు శేఖర్ తండ్రి బొందయ్యలను నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు.

హుస్నాబాద్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కృష్ణ తేజ ఇరువర్గాల వాదనలు విన్న తరువాత ఇద్దరి నేరస్తులపై నేరం రుజువైనందున ఇద్దరికి ఆరు నెలల జైలు శిక్ష విధించారన్నారు.నేరస్తులకి జైలు శిక్ష పడడానికి కీలకపాత్ర వహించిన పోలీస్ సిబ్బందిని, అధికారులను, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, పోలీసు కమిషనర్ డాక్టర్ బి అనురాధ అభినందించారు.

## సంక్షేమ పథకాలు ఆర్హులకు అందించాలి

### సిపిఐ నాయకులు దయానంద్‌రెడ్డి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు బట్టు దయానంద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు సద్వినియోగం అయ్యేల అధికారులు, నాయకులు కృషి చేయాలని సూచించారు. ఇందీరమ్మ ఆత్మ భరోసా పథకంలో పది గుంటల వరకు భూమి ఉన్న లబ్దిదారులకు కూడా అందించాలని కోరారు. అలాగే గుంట భూమిలేని ఇతర పనులు చేసే వారికి కూడా ఉపాధి హామీతో లింకు లేకుండా ఆత్మీయ భరోసా అందించాలని తెలిపారు. ఇందీరమ్మ ఇండ్లలో ముందుగా నిరుపేదలకు అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వం పరిపాలనలో పది ఎళ్లలో ఎక్కడ కూడా గ్రామాల్లో అభివృద్ధి పథకాలపై గ్రామ సభలు నిర్వహించలేదని, ప్రస్తుతం ప్రభుత్వం గ్రామాల్లో పథకాలపై గ్రామ సభలు నిర్వహిస్తుంటే బిఆర్ఎస్ నేతలు గ్రామ సభలను అడ్డుకోవడం విడ్డూరకరమన్నారు. గ్రామ సభల ద్వారా సంక్షేమ పథకాలకు అసలైన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా ప్రతి పక్షా పార్టీలు పని చేయాలే తప్ప పథకాల అమలును అడ్డుకోవద్దని హితవు పలికారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

### భవననిర్మాణ కార్మికులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** భవననిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం అన్నారు. ఈ నెల 31న హైదరాబాద్ కార్మిక భవన్‌లో జరిగే భవన నిర్మాణ కార్మికుల సమావేశానివ్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేటలో భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర సమావేశం కరపత్రాలనుఆవిష్కరించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వేల్ఫేర్ బోర్డుకు చైర్మన్‌కు కార్మికున్ని నియమించాలన్నారు. సంక్షేమ పథకాలను ఇన్స్‌రెన్స్‌కు అప్పచెప్పకుండ టెండర్లను రద్దు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు శాశ్వత కాలం కార్డులు అందచేయాలన్నారు.ప్రతి ఒక్క కార్మికునికి 55 ఏండ్లకు పింఛన్, ప్రమాధవశాత్తు మృతిచెందితే పదిలక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. బోగస్ కార్డులను వెంటనే గుర్తించి తొలగించాలన్నారు.ఉపాధి హామీ కార్మికులను పర్మినెంట్ బోర్డునుండి తొలగించాలన్నారు. లెబర్ కార్యాలయంలోనే మీ సేవా సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి తోట్ల పర్శరాములు,రాష్ట్ర సలహదారుడు దొంతికేశవులు, జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్, కార్మికులు కంబోజి విద్యాసాగర్ , జంగిటి శ్రీనువాస్, మల్లేశం,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జననాయక్ కర్పూరి ఠాకుర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** బిహార్ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ మార్గదర్శకులు భారతరత్నా, నాయిబ్రాహ్మణ ముద్దుబిడ్డ జననాయక్ కర్పూరి ఠాకుర్ 101వ జయంతిని సిద్దిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాననాయక కర్పూరి ఠాకుర్ చిత్రపటానికి సిద్దిపేట జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఇంచార్జి అధ్యక్షుడు సింగిరాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోండూరి సతీష్, గౌరవ అధ్యక్షులు ఏల్పుల స్వామి ప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జననాయక కర్పూరి ఠాకుర్ చేసిన సేవలను కొనియాడారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసినట్లు తెలిపారు. నిస్వార్థ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు అందుకున్నట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణ సంఘం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవిచేపట్టి ఏన్నో సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు, నాయి బ్రాహ్మణులు ఆదర్శంగా తీసుకొని అడుగుజాడల్లో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం సలహదారుడు సింగిరాల కనకయ్య,సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదేండ్ల బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా?

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**ప్రజాపక్షం/గజ్వేల్:** బిఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వ హయాంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా..? అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. శుక్రవారం గజ్వేల్ లో నిర్వహించిన వార్డు సభలలో పాల్గొని ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో గ్రామసభలు నిర్వహించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. నియోజవర్గానికి చెందిన కొంత మంది బిఆర్ ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడం కోసమే మీడియా సమావేశాలు నిర్వహించి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరా పార్కు నుండి కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నయా పైసా నష్టపరిహారం ఇవ్వకుండా ఇల్లు లేని నిరుపేదలుగా మార్చారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు చేరకుండా బిఆర్ఎస్ అడ్డుకుంటూందని విమర్శించారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన క్యాంపు ఆఫీస్ ను తమ వ్యక్తిగత పనులకు వినియోగించుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నాయకులు సుభాష్ చంద్రబోస్, సమీర్, డాక్టర్ వహీద్, నక్క రాములు, జంగం రమేష్ గౌడ్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీను, జాకీర్, అరుణ్, నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/గజ్వేల్:** రైతు భరోసా పథకం కింద 31 డిసెంబర్ 2024 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు, ఇప్పటికే పాస్ పుస్తకం వచ్చి రైతు భరోసా పథకానికి దరఖాస్తు పెట్టుకోని రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ పేర్కొన్నారు. కాగా పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంటు సేవింగ్ ఖాతా ఈ కేవైసీ అయిన జిరాక్స్ తో కూడిన దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ శాఖ కార్యాలయం, లేదా మీ గ్రామాలలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఈ నెల 26 లోపు అందజేయాలని స్పష్టం చేశారు. అలాగే రైతు భరోసా పథకం కింద అకౌంట్ నెంబర్ మార్పులు లేదా వేరే కారణాలతో అకౌంట్ నెంబర్లు మార్చాలనుకునే రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

## సహకార బ్యాంక్‌లో అత్యధిక వడ్డీ




**ప్రజాపక్షం/పాపన్నపేట :** సహకార బ్యాంక్ లలో డిపాజిట్ లపై అత్యధిక వడ్డీ రేటు లభిస్తుందని పాపన్నపేట డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ కిషన్ తెలిపారు. శుక్రవారం బ్యాంక్ ఆవరణలో నిర్వహించిన డిపాజిట్ ల సేకరణ వారోత్సవాలలో ఆయన మాట్లాడుతూ, డిపాజిట్ చేసిన మొత్తం 8.9 సంవత్సరాల్లో రెట్టింపు అవుతుందన్నారు. సీనియర్ సిటిజన్ లకు డిపాజిట్ లపై అత్యధికంగా 8.40 వడ్డీ చెల్లిస్తామన్నారు. డిపాజిట్ ల పై రూ.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. తమ బ్యాంక్ ద్వారా గృహ నిర్మాణం, విద్య, దీర్ఘకాలిక రుణాలు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్ సింగ్, అసిస్టెంట్ మేనేజర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/కొల్చారం :** సిఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరము అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో ఆరోగ్యం బాగు కొరకు చికిత్స పొందిన వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందజేశారు. వీరితో పాటు ఇటీవల కాలంలో సంగాయిపేట గ్రామంలో మంగలి గోపాల్ విద్యుత్ షాక్ తో మరణించగా సంబంధిత విద్యుత్ శాఖ నుంచి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అతని భార్య మంగలి కమలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ హైమద్ అలీ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కరెంట్ రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, చెన్నయ్య, సాయిబాబా గౌడ్, రంగారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, బోయిని అంజనేయులు, ఖదీర్, చౌరిగారి చిన్న రాములు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్





**ప్రజాపక్షం/పాపన్నపేట:** జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విశ్వనాథ్, రజిత, లక్ష్మి ఆధ్వర్యంలో పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఓటింగ్ లో ఎలా పాల్గొనాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్ స్లిప్పు లతో బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. 480 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని, ఎన్నికల సమయంలో ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశం నాగరాజు, అంజా గౌడ్, ప్రవీణ్ కుమార్, యాదయ్య, రియాజ్, అనిల్, నింగప్ప, కృష్ణ కాంత్, మోహన్ రావు, వేణుగోపాల్ రెడ్డి, శ్రవణ్, రవి కాంత్, జకేరా, పద్మ, కవిత శోభ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ బుచ్చా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శ్రీ రామ్ నగర్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఎంఈఓ బుచ్చ నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం వడ్డించే కార్మికులు కచ్చితంగా ఆప్రాన్లు ధరించాలని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శక్తిపీఠానికి గేట్లు ఏర్పాట్లు అభినందనీయం



ప్రజాపక్షం/శివ్వంపేట : మండల కేంద్రమైన శివ్వంపేటలో వెలసిన శ్రీబగలాముఖి శక్తిపీఠం ప్రధానద్వారాలకు గల గేట్లను గూడురు గ్రామానికి చెందిన జిన్నారంపెద్దగౌని సూర్యంకుమార్‌గౌడ్ చిన్నకూతురు సృజన రూ. లక్ష వ్యయంతో అందజేయడం అభినందనీయమని శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అన్నారు. శుక్రవారం నూతన గేట్లకు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నవయస్సులో సేవాగుణం కలిగిఉండడం మంచిగుణమని, ప్రతీఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని ఆయన అన్నారు. అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఉపాసకులు దీవించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## పోస్టర్ రిలీజ్ చేస్తున్న బ్యాంక్ అధికారులు



### పులిహోర ప్యాకింగ్ మిషన్ వితరణ

**ప్రజాపక్షం/పాపన్నపేట:** హైదరాబాద్ కూకట్ పల్లి కి చెందిన శ్రీకాంత్, ఆయన సతీమణి సుష్మ, కుమారుడు అయాన్ సాయి, తల్లిదండ్రులు వీరభద్రయ్య, రేణుక లు కలసి దుర్గమ్మ ఆలయానికి పులిహోర ప్యాకింగ్ మిషన్ బహుకరించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకుడు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఫోటోఃవ్యవసాయ శాఖ అధికారి జావిద్

## రైతు భరోసా సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/రేగోడ్ః** మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు రైతు భరోసా పథకం2024 డిసెంబర్31వరకు రైతులు వ్యవసా య భూమి కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి వ్యవసాయ శాఖ అధికారి జావిద్ శుక్రవారం అన్నారు అందుకు కావలసిన పత్రాలు పట్టాదారి పాసుబుక్కు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ జిరాక్స్‌వ్యవసాయ శాఖ అధికారి గాని వ్యవసాయ విస్తరణ అధికారి గాని ఇవ్వాలని తెలిపారు ఈనేల 2601–2025వరకు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు.

## రుణమాఫీ కోసం బ్యాంకుముందు రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** తమకు రుణమాఫీ చేయాలని శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామ రైతులు దొంతి యూనియన్ బ్యాంక్ ముందు ఆందోళన చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇస్తామన్న రూ. 2లక్షల రుణమాఫీ తమకు వర్తించలేదన్నారు. గ్రామంలో సగం మందికి కూడా మాఫీ కాలేదని తమకు కూడా వెంటనే రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అకౌంట్‌ను హోల్డ్‌లో పెట్టి రైతులకు రావాల్సిన పింఛన్ డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. రుణమాఫీ అయ్యే వరకు ప్రభుత్వం పై ఎమ్మెలే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఒత్తిడి తెస్తామని నర్సాపూర్ ఆత్మకమిటి మాజీ ఛైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి అన్నారు. అనంతరం తమకు ఎందుకు రుణమాఫీ కావడం లేదని బ్యాంకు మేనేజర్‌ను నిలదీశారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్‌లు తాటి కిష్టయ్య. పెంజర్ల శ్రీనివాస్‌యాదవ్, వంచ సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, మల్లా రెడ్డి, వినోద్ ముదిరాజ్, పి నర్సిములు యాదవ్, కృష్ణ, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరికి దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

## లీగల్ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా న్యాయవాది

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ఐఎన్‌టియుసి ఫడరేషన్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన న్యాయవాది బండారి విక్రమ్ గౌడ్‌ను నియమిస్తూ గురువారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రం అందుకున్న అనంతరం శుక్రవారం విక్రమ్ మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలో ఏ కార్మికుడికైనా విధానపరమైన అన్యాయం జరిగినా లేదా లేబర్ కార్యాలయంలో లేదా ఇతర కార్యాలయాలలో వీరికి సంబంధించిన ప్రభుత్వ పనులు నిర్లక్ష్యం జరిగినట్లయితే ఈఐఎన్‌టియుసి ఫడరేషన్ కార్మిక విభాగాన్ని సంప్రదించినట్లయితే పూర్తి స్థాయిలో మీకు న్యాయం చేసే వరకు ఐఎన్‌టియుసి ఫడరేషన్ లీగల్ సెల్ మీకు సహకారంగా ఉంటుందన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మైలారం గ్రామసభ రసాభాస

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు రసభసా సాగుతున్నాయి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఉద్రిక్త వాతావరణం చేసుకుంది. మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదని, రైతు రుణమాఫీ ఇంతవరకు పూర్తి కాలేదని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ఆయనతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపు చేశారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా పూజలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో ఉన్నటువంటి పెద్దమ్మతల్లి బోనాల పండుగ ఘనంగా కామారం గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బోనాల సందడిలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లిని దర్శించుకొని ముదిరాజులు అన్ని రంగాలలో ముందుకు వచ్చే విధంగా తల్లి చూసుకోవాలని కోరుకున్నారు. ముదిరాజులు అందరూ ఐక్యమత్యంగా ఉండాలని అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు గుండె బోయిన బిక్షపతి, భాష బోయిన సాగర్ ముదిరాజ్, కామారం గ్రామ పెద్దలు పెద్దమ్మ తల్లి పూజారులు కామారం ముదిరాజులు భారీగా పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలే లక్ష్యం




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో గ్రామపంచాయితి కార్యదర్శి సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా రాంబాబు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ మహ్మద్ మోసిన్, ఏఈవో కరుణాకర్, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, లోనె రవీందర్, కొలిపాక మల్లేష్, రంగోజు ఈశ్వరయ్య, ఆలేటి సిద్దయ్య, గోపు శౌరెడ్డి, లోనె సోమాజీ, వంగ ఎల్లాగౌడ్, శ్రీనివాస్, గవ్వాని నాగేశ్వర్ రావు, గుండె జోసెఫ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

**పల్లా, రాజయ్యలు నోరు అదుపులో పెట్టుకోవాలి**

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు అడ్డగోలు విమర్శలు చేయడం మూర్ఖత్వమని ఇప్పటికైనా ఇద్దరు నోరు అదుపులో పెట్టుకోకపోతే ఖబర్దార్ ప్రజల చేతిలో మీకు గుణపాఠం తప్పదంటూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాసంపల్లి లింగాజి, బోనాసి క్రాంతికుమార్, కావటి భాస్కర్ యాదవ్, మినుముల వెంకట్‌రెడ్డి, ఎండీ బాసుమియా, మంద రమేష్, గొరిగ రవి, మహ్మద్ ఇబ్రహీం పాషా, తాటికొండ వెంకటేష్ యాదవ్, జేరిపోతుల మహేందర్, బిర్రు మధు, గుడి రాంరెడ్డి, ఆరూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## లక్షడప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శన విజయవంతం చేద్దాం

### మాదిగ మహాజనుల వేదిక నాయకుడు గబ్బెట శ్రీనివాస్




**ప్రజాపక్షం/ కాజీపేట:** లక్షడప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శన విజయవంతం చేద్దామని మాదిగ మహాజనుల వేదిక నాయకుడు గబ్బెట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాజీపేటలోని 63వ డివిజన్‌లో మహాజనుల డప్పు చాటింపు నిర్వహించారు.ఈ సందర్భంగా గబ్బెట శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన లక్షడప్పులు వెయ్యి గొంతులు సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7న విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మాదిగలు, ఉపకులాల ప్రజలు ప్రతి ఇంటికొ డప్పుతో వచ్చి ప్రదర్శనలో పాల్గొని వర్గీకరణ సాధనలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహాజనుల వేదిక నాయకులు బొల్లె కుమార్,అరూరి సాంబయ్య, ఇమ్మడి రవి, బొడ్డు సదా, నల్ల వెంకటస్వామి, మంద శ్రీనివాస్ చిట్యాల మహేశ్, ఇసంపెల్లి కరుణాకర్, సిరిపాక మోజెస్, అంబాల శ్రీనివాస్, కుమార్, విగ్నేష్, అరుణ్, సన్ని గెర్రె నాగరాజు, జన్ను శంకర్‌లు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మణికాంత్ ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్‌వేసి ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలన్నారు. యువత చదువుల్లోన కాకుండా క్రీడల్లోను రాణించాలన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు బజ్జూరి మణికాంత్ సొంత ఖర్చులతో క్రికెట్ పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మొదటి బహుమతి జఫర్‌గడ్ గ్రామానికి రాగా, రెండవ బహుమతి కోణాచలం గ్రామానికి రాగా వీరికి నగదు బహుమతి, షీల్డ్‌ను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు మంచాల ఎల్లయ్య, మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ నూకల ఐలయ్య, నాయకులు అన్నబోయిన బిక్షపతి, పుల్ల మోహన్‌రావు, బేబి శ్రీనివాస్, తాటికాయల రాజేందర్, తాటికాయల కర్ణాకర్, మారపల్లి కరుణాకర్, మార్కెట్ డైరక్టర్లు సురేష్‌బాబు, ఐషా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్య పెట్టేందుకే గ్రామసభలు

### రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**ప్రజాపక్షం/రాయపర్తి:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ ప్రజా పాలన పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.గ్రామసభలలో ప్రజలకు జవాబు ఇవ్వాల్సిన అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారనీ అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ బందోబస్తుతో గ్రామ సభలు నిర్వహించి ప్రశ్నించే గొంతుకలు నొక్కేస్తున్నారనీ అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయాలని లేని అక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్,ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని తహశిల్దార్ నాగేశ్వర చారి అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయితి పరిధిలో ప్రజాపాలన గ్రామసభను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా తహశిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు (రేషన్‌కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు వంటి నాలుగు సంక్షేమ పథకాలను అమలుచేయనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటుచేయడం జరిగిందని, అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, ఎంపీవో, కార్యదర్శి భాగ్యలక్ష్మి, లింగయ్య, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** నేటి నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం నాయకుడు సి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐలమ్మ భవన్‌లో సీపీఎం మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28వ తేదీలలో సంగారెడ్డి పట్టణంలో సీపీఎం రాష్ట్ర మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పలు తీర్మాణాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ బహిరంగ సభకు మాజీ ఎంపీ బృందాకారత్, బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మదార్, సంపత్, ఇంద్రారెడ్డి, బి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న కాంగ్రెస్ పథకాలు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు పూర్తిగా విఫలం అయ్యాయని మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు తీసుకొని ప్రభుత్వ అధికారులతో ఇంటింటి సర్వే చేపట్టి పోలీసుల సమక్ష్యములో గ్రామసభలు పెట్టుకొని కేవలం పేర్లు మాత్రమే చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమార స్వామి, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమండ్ల హిలేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తోటకురి రాజమణి, భానోతు అనిత శ్రీనివాస్, పూజారి రఘు సుజాత, కోఆప్షన్ ఎండి.అజీమ్, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అయిత ఏకాంతం, మండల యూత్ అధ్యక్షులు పొనుగోటి చందర్ రావు, దేవస్థాన చైర్మన్ ఎరుకొండ వేణుగోపాల్ రావు, మాజీ ఎంపీటీసీ మార్థ సారంగపాణి, కొండేటి సంపత్, తోటకూర శ్రీధర్, కొండేటి భాస్కర్, మల్లేపాక అశోక్, పిట్టల రాజు, జగిర్ల వీరాస్వామి, తుమ్మల శ్రీధర్, గిరిజన యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వెయ్యి గొంతుల సాంస్కృతిక కళ ప్రదర్శనను జయప్రదం చేయాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం పిలుపు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరుగు లక్ష డప్పులు వేల గొంతుకల భారీ సంస్కృతిక కళ ప్రదర్శనను జయప్రదం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం పిలుపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య హాజరై మాట్లాడుతూ, ఎస్సి వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి జరిగే భారీ ప్రదర్శనలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయబద్ధమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చెయ్యని యెడల కాంగ్రెస్ ప్రభుత్వానికి 80 లక్షల మంది మాదిగ మాదిగ ఉప కులాల వారు తగిన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / సదాశివపేట :** సదాశివపేట పట్టణంలో శుక్రవారం రోజు టీ.యు.ఎఫ్,ఐ.డి.సి బ్యాలెన్స్ ఫండ్ ( 2.85 సిఆర్) తో చేపట్టబోయే పనుల శంకు స్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎంఎల్ఏ చింత ప్రభాకర్ హాజరయ్యారు. బసవేశ్వర్ విగ్రహం నుండి అయ్యప్ప ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం అంచనా విలువ రూ.30 లక్షలు, ఎరిఎల్‌ప చౌరస్తా నుండి ఎల్లమ్మ కుంట వరకు సీసీ డ్రైన్ నిర్మాణం అంచనా విలువ రూ. 48.50 లక్షలు శంకుస్థాపన పనులను ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తన యొక్క శక్తికి మించిన పనులను సదాశివపేట పట్టణ అభివృద్ధికి చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మేన్ అపర్ణ పటేల వైస్ చైర్మన్ చింతగోపాల్, ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి చౌదరి ప్రకాష్ కోడూరి అంజయ్య సాతని శ్రీశైలం, మోబిన్ వీరేశం, సత్యం మున్సిపల్ అధికారులు , పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.




## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

### బాలాజీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రాజ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** బాలికలు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాలాజీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రాజ్ అన్నారు. నర్సంపేట ప్టటణంలోని బాలాజీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న ఈకార్యక్రమం దేశ వ్యాప్తంగా జరుగుతుందని, సమాజంలో లింగ సమానత్వం సాధించటం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బాలికల అభివృద్ధికి అవరోదాలైన భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, నిరక్షరాస్యత మొదలైన సామాజిక రుగ్మతలను రూపుమాపటానికి త్రపి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఫ్రొగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు రవీందర్, మదు, రాజ్‌కుమార్, సురేష్, ప్రవీణ్, కిషోర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెదురు ముదురు ఘటనలతో ముగిసిన గ్రామసభలు

**ప్రజాపక్షం / వేలేరు :** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల గురించి నెల 21నుండి24వరకు వేలేరు మండలంలో వివిధగ్రామాలలో అమలు చేయనున్న రైతుభరోస,ఇందిరమ్మ ఆత్మీయభరోస,కొత్తరేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల జాబితాల వివరాలను శుక్రవారం వేలేరు మండలంలోని లోక్యతండ గ్రామపంచాయితీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.మండలంలోని వివిధగ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో అర్హులైన కొందరు లబ్దిదారులు తమకు వివిధపథకాలలో తమపేర్లు రాలేదని కొన్నిచెదురు ముదురు ఘటనలకు దారితీయగా ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న ఆద్వర్యంలో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేషపెట్టిన సంక్షేమపథకాలకు అర్హులైన వారి జాబితాను వివిధ గ్రామపంచాయితీ కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయని ఇంకా ఎవ్వరైనా అర్హులైన లబ్దిదారులు వివిధపథకాలకు ఎంపిపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కొరుతూ ఈసంక్షేమపథకాలు నిరంతరం కొనసాగుతాయని ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న, ఎంఆర్ఒ హెచ్ కోమి, డిప్యూటి తహశీల్దార్ వేణుగోపాల్, వ్యవసాయశాఖఅదికారి కవిత, ఎంపిఒ విమల, పిఆర్ ఎఇ రూపాదేవి, ఎస్సై ఎ.సురేష్, టి.ఎ.రేణుక, గ్రామపంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడి టీచర్లు, వైద్యసిబ్బంది కనుకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మహా కుంభమేళ యాత్రకు తరలివెళ్లిన శివభక్తులు

**ప్రజాపక్షం / సదాశివపేట :** సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం స్వాములు 41 మంది శుక్రవారం నాడు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళ ,త్రివేణి సంగమంలో పుణ్యస్నాన మాచరించేందుకు రాచన్న గురుస్వామి దివ్వ ఆశీస్సులతో మదునాల నర్సింలు గురుస్వామి దెశెట్టి మల్లేశం, గురుస్వామి వడ్లరాజు, గురుస్వామి ఆద్వర్యంలో స్థానిక దుర్గమ్మ, మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బయలుదేరి వెళ్లినారు. వెళ్లిన వారిలో వడ్ల పాండు గురుస్వామి, లోకేష్, గురుస్వామి సురేష్‌గురుస్వామి , గంగారం, గురు,స్వామి, రాజశేఖర్ గురుస్వామి, రమేష్‌గురుస్వామి, తదితర స్వాములు కన్య స్వాములు బయలుదేరి వెళ్లినారు.

## పేటలో నాల్గవ రోజు ప్రజాపాలన

### రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు



**ప్రజాపక్షం / సదాశివపేట:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని 12వ వార్డులో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు నిర్వహించారు. సదాశివపేట పట్టణంలోని నాలుగవ రోజు 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు సభాధ్యక్షతన ప్రజల నుండి రేషన్ కార్డులకు సంబందిచిన ఇందిరమ్మ, ఇండ్లు, ఇందిరమ్మ , ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలకు సంబందించిన దరఖాస్తులను వార్డు ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ సందర్బంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క పేదవాడికి ఈ పథకాన్ని అందించాలన్నారు. ఏ ఒక్క పేదకుటుంబం కూడా నిరుత్సాహ పడకుండా ప్రజల వద్దకే పాలన అన్నట్లు మన వార్డులోనే ప్రజా పాలనను నిర్వహించి మనకు అవసరమైనటు వంటి రేషన్‌కార్డులు గాని ఇల్లులేని వారికి ఇండ్లు పొందేలా ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లోల రూపాయల లబ్ది చేకూరేలా ,రైతులకు,రైతు భరోసా, లాంటి పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి నేరుగా ప్రభుత్వానికి ఆప్పీలు చేసుకోవడానికి ఈ ప్రజాపాలన కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని 12వ వార్డు ప్రజలందరూ సద్వినియోగం పరుచుకోగలరని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఉమా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సదాశివపేట ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ 13వ వార్డు కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్‌టీ.పి ఓ భాస్కర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగభూషణం, మున్సిపల్, సిబ్బంది శ్రీకాంత్ ,శివ, నరేష్, ఆర్‌పిలు శారద , ఓబిమాలె అనిత ఉషా కిరణ్ యూత్ సభ్యులు పిఎంఆర్ యువసేన సభ్యులు ,12వ వార్డు ప్రజలందరూ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యే చీరల పంపిణీ

**ప్రజాపక్షం / సదాశివపేట :** మున్సిఫల్ చైర్ పర్సన్ ఆద్వర్యంలో మున్సిపల్ కార్మికులకు చీరలను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన నివాస గృహంలో అందజేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలక సంఘం చైర్పర్సన్ కౌన్సిల్ సభ్యులు పదవి కాలం ముగుస్తున్నందున కార్మికులకు చీరలు ,దుస్తులు పంఫిణి చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు విద్యాసాగర్‌రెడ్డి ,ఆకుల శివకుమార్,ఇంద్రమోహన్ గౌడ్, ప్రకాష్ సాతాని శ్రీశైలం, సత్యం గందిగె రాజు నాదోని చంద్రశేఖర్ బారాడ్, శివ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గామ సభ విజయవంతం

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం పెంచికల్పేట గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామసభ విజయవంతమైనది. గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభకు ఆత్మకూరు మండల పరిషత్ అధికారి విమల అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 115 మంది, ఇందిరమ్మ ఇండ్లు 290 మందికి భూమి ఉన్నవారు, ఇద్దరికీ భూమిలేదని తెలియజేశారు రేషన్ కార్డ్స్ 124 అర్హులైనట్టు మా దృష్టికి వచ్చినట్లు తెలియపరిచారు. వీటిని పరిశీలించి అర్హులైన వారందరికీ అందజేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఏఈఓ స్టెల్లా, ఆత్మకూరు జూనియర్ అసిస్టెంట్ పొనుగోటి సతీష్ వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్కార్ బడులు సత్తా కలిగిన బడులు

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్ట్, టీ షర్ట్స్ పంపిణీ



**ప్రజాపక్షం/రాయపర్తి :** సర్కారు బడులు సత్తా కలిగిన బడులు అని, ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బురహాన్ పల్లి, మొరిపిరాల,కాట్రపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ షూస్, టై, బెల్ట్, టీ షర్ట్, పాయింట్ లు పంపిణి చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. చదువుతోపాటు ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, గుమ్మడిరాజ్ శ్రీను, సోమన్న, చన్నబోయిన యాకయ్య, బూడిద శ్రీధర్, ఎండీ ఖలీల్, ఉపధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

### జిల్లా కలెక్టర్ క్రాం వల్లూరు



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండలం గుంతపల్లి లో జరిగిన గ్రామ సభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుద్దేశించి కలక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అర్హులైన ఇల్లు లేని నిరుపేద ప్రజలకు మొదటి దశలో ఇందరమ్మ, ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్లు మంజూరు కాలేదని ,రేషన్ కార్డు రాలేదని, ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నా రు. ఇందరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల మంజూరు ప్రక్రి య నిరంతరం కొనసాగుతాయన్నారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకొని వారు మండల పరిషత్తు కార్యాలయంఆలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందంచడం కోసం 15 రోజులుగా అధికారులు జరపారన్నారు . సర్వేలో అధికారులు సేకరించిన వివరాలను గ్రామ సభలు చర్చించి అర్హులైన వారికి ఇందిరమ్మ, ఇండ్లు ,రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు మంజూ రు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా కింద ప్రతి పంట ప్రభుత్వం ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రెండు పంటలకు రూ. 12 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పంటలు సాగు చేసిన భూములకే రైతు భరోసా అందుతుందన్నారాఉ. రియల్ ఎస్టేట్ భూములకు ,బీడు భూములకు రైతు భరోసా ఇవ్వమ ని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిస్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. కొండాపూర్, తహసీల్దార్, ఎంపిడిఓ అధికారులు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# ప్రతి ఆడపిల్ల కలలు నెరవేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి గాయిత్రిదేవి




**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ,మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంగారెడ్డి వార సంయుక్త ఆద్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సంగారెడ్డిలోని మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల అందోల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటు వంటి కార్యదర్శి జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క బాలిక ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ రోజు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అందరూ కూడా సంతోషంగా,ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలని, మన యొక్క జాతీయ మహిళా నేతల స్ఫూర్తి తీసుకునే ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా సేవాధికార సంస్థ తరపున ఉచిత న్యాయం అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా చట్టాలపై ప్రతి పాఠశాల ,కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిఎంహెచ్ఓ డాక్టర్ గాయిత్రి దేవి మాట్లాడుతూ ఈ యొక్క జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ప్రతి ఆడపిల్ల కలలను కంటూ కలలు నెరవేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. అదే విధంగా అందరికి చదువు తరువాత ఆత్మీస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ యొక్క డిఎంహెచ్ ఓ ఆఫీస్ తరఫున అందరికి కూడా ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సిడబ్ల్యుసి సభ్యులు వెంకటేశం మాట్లాడుతూ ఈ యొక్క పిల్లలు మంచి ఉన్నత చదువులు చదవి ముందుకు సాగాలని తెలిపారు. అందరు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలన్నారు. ఏలాంటి యొక సమస్యలు భారిన పడకూడదన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు తరువాత పిల్లల పైన అత్యాచారులు పెరిగిపోతున్నాయన్నారు. వాటి పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండి మంచిగా చక్కగా చదువుకోవాలని తెలిపారు. ఆర్‌సిఓ గౌతం మాట్లాడుతూ ప్రతి ఒక్క బాలిక కూడా ఈ బాలిక దినోత్సవం సందర్భంగా సాధించడానికి వారి యొక్క ఉపాధ్యాయుల సహాయ సహకారాలు తీసుకొని ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచిగా స్థీర పడాలన్నారు. ఈ సందర్భంగా పది కుటుంబాలను సన్మానించారు. తదనంతరం బేటీ బచావో, బేటి పడావో ప్రతిజ్ఞ చేయించడ జరిగింది. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కేకు కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజేపి ప్రిన్సిఫల్ రజిని, డిసిపిఓ రత్నం, డిహెచ్ఈడబ్ల్యు కో ఆర్డినేటర్ పల్లవ జిసిడిఓ శిరీష్, సిహెచ్ఎల్‌కోర్డినేటర్ యాదగిరి డిసిపియు, స్టాప్, లింగం రామకృష్ణ ,స్కోప్ ఎన్‌జిఓ మాణయ్య, తదతరులు పాల్గొన్నారు.

# నాగలి గిద్ద నూతన పోలీసు అవుట్ పోస్ట్ భవనం ప్రారంభం

### ఎంపి సురేష్ కుమార్ షట్కార్



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి :**నాగిల్ గిద్ద నూతన పోలీసు అవుట్ పోస్ట్ భవనాన్ని ఎంపి సురేష్ కుమార్ షెట్కర్ , ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి జిల్లా చెన్నూరి రూపేష్ ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్‌కు పక్కా సొంత భవనం లేక రెంటెడ్ బిల్డింగ్ నందు నిర్వహిస్తూ అరకొర వసతులతో సిబ్బంది సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యనుఅదిగమించడానికి ఇతర రాష్టలలో సరిహద్దులు కలిగి నటువంటి నాగల్ గిద్ద మండలంలోని మొర్గి చౌరస్తాలో నూతన పోలీస్ ఔట్ పోస్టు భవనాన్ని నిర్మించుకొని నేడు స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపి సురేష్ కుమార్ షెట్కర్ ద్వారా ప్రారంభించడం జరిగిందదిన తెలిపారు. నాగలి గిద్ద పోలీసు స్టేషన్ మంజూరు అయ్యేవరకు ఈ అవుట్‌పోస్ట్ నందు నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ రన్ అవుతుందన్నార. సిబ్బందికి సరైయన వసతులు కల్పించినప్పుడే పోలీసింగ్ పటిష్టంగా ఉంటుందన్నారు. బీదర్ కర్ణాటక నాందేడ్ మహారాష్ట్ర రోడ్లను కలుపుతూ వెళ్లే ఈ కూడలిలో నిరంతరం పోలీసుల కదిలికల వలనే అక్రమాలకుఅడ్డుకట్టా వేయవచ్చునన్నారు. జిల్లా అదనపు ఎస్పీ ఏ సంజీవరావు , నారాయణఖేడ్, డిఎస్పీ వెంకట్‌రెడ్డి,నారాయణఖేడ్, నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజలు సబ్ డివిజన్‌పోలీసుఅధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### టిజిఐఐసి చైర్మేన్ నిర్మలా జగ్గారెడ్డి



**ప్రజాపక్షం / కొండాపూర్ :** అర్హత కలిగిన వారందరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తామని టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గొల్లపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ఆమె హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను లబ్ది చేకూర్చడమే కాంగ్రెస్ ప్రబుత్వ ద్యేయమని పేర్కొన్నారు. ఆత్మీయ భరోసా కింద భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి రూ. 12వేలు అందిస్తామన్నారు. సాగుకు యోగ్యమైన ఎకరం భూమికి రూ.12వేలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ మండల ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి ఎంపిడిఓ శ్రీనివాస్ ఏపిఓ గణేష్, సిఎసి ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మండల అధికారులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్... ఇన్‌చార్జ్జీ సిడిపిఓ సస్పెన్షన్

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి :**నారాయణ ఖేడ్ ఇన్చార్జ్జీ సిడిపిఓ ఎన్ సుజాత మండలంలోని వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ ఆర్ అంబిక లను సస్పెన్షన్ చేస్తూ శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్వర్వులు జారీ చేశారువెంకటాపూర్ అంగన్వాడీ కేంద్రంలో భవనం పై కప్పు పెచ్చులు ఊడిపోయి ఐదుగురు చిన్నారులు గాయాలపాలు కావడంతో అందుకు బాద్యులుగా అంగన్వాడి కేంద్రాల సమాచారం అందజేయాలని జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అదికారిణి కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెలకు ఒకసారి భవనాల పరిశీలించాలని, పిల్లలకు భద్రతకు అవసరమైన అన్ని తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదకరకంగా ఉన్న భవనాల నుండి అంగన్వాడి కేంద్రాలను వెంటనే ఇతర భవనాలకు మార్చాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా పాలనలో గందరగోళం

### ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింత కుంట గ్రామంలో జరిగిన గ్రామసభ రసాభాసుగా మారింది. ఈ కార్యక్రమానికిఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి రాగానే అన్ని సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు షరతులు విధిస్తూ పథకాలు ఇస్తున్నట్లు తెలిపారు. అందరికీ వచ్చేలా చూడాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అందరికీ ఇచ్చామని తెలిపారు. ఈ క్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మీ హయాంలో గ్రామంలో ఎంత మందికి ఇచ్చారు. అంటూ ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ టి.ఆర్.యస్. నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు అడ్డు చెప్పారు. దీంతో ఎమ్మెల్యే కాసేపు మాట్లాడి ప్రసంగాన్ని ముగించారు. వైపు కాంగ్రెస్ నాయకులు స్టేజి పైకి దూసుకు వచ్చారు. పోలీసులు ఇరువర్గాలను, వారించి అదుపు చేశారు. సమావేశం అనంతరం మహిళతో మహిళలతో మాట్లాడి ఎమ్మెల్యే బయలుదేరి వెళ్లిపోయారు. తాజా మాజీ సర్పంచ్ శివకుమార్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు, వైస్ ఎంపీపీ మాజీ నర్సింగ్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.